తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 10 జూన్ 2025 | పేజీలు : 08
Follow :





# జగ్గారెడ్డి జాలిగుండె

మెయిన్‌లో..

## క్యాన్సర్ పేషంట్లకు భరోసాగా కాంగ్రెస్ నేత

- మొన్న రూ.10 లక్షలు.. నేడు రూ.4 లక్షల ఆర్థిక సహకారం
- నియోజకవర్గంలో క్యాన్సర్ బాధితులకు తోడుంటానని వెల్లడి

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 9 (జనంసాక్షి) :**

మరోసారి మానవత్వం చాటుకున్నారు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. సంగారెడ్డిలో క్యాన్సర్ పేషెంట్ రాణమ్మను పరామర్శించి, క్యాన్సర్ ట్రీట్మెంట్ కోసం నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో క్యాన్సర్ తో బాధపడే నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. క్యాన్సర్ ట్రీట్మెంట్ లక్షల రూపాయలతో కూడుకున్న వ్యవహారం కావడంతో పేదలు ఆర్థికంగా చితికిపోతున్నరని అన్నారు. సంగారెడ్డి పట్టణంలోనీ సోమేశ్వర వాడకు చెందిన రాణమ్మ బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతుండటంతో ట్రీట్మెంట్ కోసం ఆర్థిక సహాయం నాలుగు లక్షలు అందించినట్లు తెలిపారు. క్యాన్సర్ అనేది ఎవ్వరికీ రావొద్దు, క్యాన్సర్ బాధితులది టెన్షన్ లతో కూడిన జీవితం అని అన్నారు. లక్షల రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో బతకడం కష్టం. ఆ పేషంట్ ట్రీట్మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నా నియోజకవర్గానికి చెందిన ఆర్థిక స్థోమత లేని పేద క్యాన్సర్ పేషెంట్లకు ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నాను అన్నారు జగ్గారెడ్డి. మొన్న సదాశివపేటలో క్యాన్సర్ పేషెంట్‌కు రూ.10 లక్షలు, ఈరోజు సంగారెడ్డి పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషెంట్‌కు రూ.4 లక్షల ఆర్థిక సహకారం అందించారు. తన వద్దకు ఆరోగ్య సమస్యల ట్రీట్మెంట్ కోసం సహాయం కావాలని ఎంతోమంది వస్తారో.. వారందరికీ కూడా సహాయం అందుతుందని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందించి ఇలా మీడియా ముందుకు రావడానికి ప్రధాన కారణం కూడా జగ్గారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎంతో మంది దాతలు ఉన్నారు. క్యాన్సర్ పేషెంట్‌లకు వారి ద్వారా సహాయం దొరుకుతుందనే ఉద్దేశ్యంతో మీడియా ముఖంగా ఆర్థిక సాయం అందించినట్లు జగ్గారెడ్డి వెల్లడించారు.



# జనాలకు కుళ్లిన చికెన్ పెడతారా?

- డెక్కన్ పామ్ రెస్టారెంట్‌పై డిప్యూటీ మేయర్ ఆకస్మిక తనిఖీ
- రెస్టారెంట్ యజమానిపై ఆగ్రహం
- ఫుడ్ సేఫ్టీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలు

**హైదరాబాద్ జూన్ 9 (జనంసాక్షి) :**

తార్నాక చౌరస్తా వద్ద ఉన్న డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో కుళ్లిపోయిన చికెన్ ఉపయోగించి బిర్యానీ ప్రజలకు అందిస్తుండడంతో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి స్పందించి, రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పాత, హైజినిక్ ఆహార పదార్థాలు గుర్తించి, రెస్టారెంట్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులతో మాట్లాడిన డిప్యూటీ మేయర్, డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో ఉన్న అన్ని నాన్-హైజినిక్ పదార్థాలపై వెంటనే ఇన్స్పెక్షన్ చేయించి, కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, “ఆహార నాణ్యతకు దూరమైన అన్ని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా నగర ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడటానికి మేము కట్టుబడి ఉన్నాము. హెూటల్స్, రెస్టారెంట్ల యజమానులు తగిన నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు,” అని హెచ్చరించారు. అలాగే, నగరంలోని అన్ని రెస్టారెంట్లు, హెూటల్స్, టిఫిన్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో కీలకమని తెలిపారు.





# అవినీతి రహిత పాలన మోడీకే సాధ్యం

**రాజేంద్రనగర్, జూన్9(జనం సాక్షి):**

అవినీతిరహిత పాలన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే సాధ్యమని భాజపా డివిజన్ ప్రబారి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం భాజపా రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పిఆర్ ప్యాలెస్ ఉప్పర్పల్లి కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల అవినీతి రహిత పాలన కొనసాగించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు కార్యకర్తలు తమ వంతు శాయశక్తుల కృషి చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు 370 ఆర్టికల్, రామ జన్మభూమి మందిరం, గరీబ్ కళ్యాణ్ యోజన, ఆయుష్మాన్ భారత్ పథకాలుఆదర్శం అన్నారు. దేశ ఆర్థిక రంగంలో ప్రపంచంలోనే నాలుగో స్థానంకు ఎగబాకిందని, దేశం వెలుపల ఉగ్రవాదులను దేశంలోపల మావోయిస్టులను మట్టు పెడుతూ దేశ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. దేశంలో విదేశీ పెట్టుబడులు పోటాపోటీగా పెట్టేందుకు విదేశీ సంస్థలు ముందుకు వస్తున్నాయని, మోడీ పాలనలో 11



సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి 50 సంవత్సరాలంతా జరిగిందని ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్, మక్తల్ ప్రబారి బొక్క బాల్రెడ్డి ,హరి కిషన్ జి, సోల్కర్ రెడ్డి, వనిత రెడ్డి, మల్లేష్ చారి, విట్టల్, కీర్తి శీను, వెంకటేష్, బాలకృష్ణ, సురేందర్, శ్రీకాంత్ రెడ్డి,రాఘవేంద్ర చారి, రవి,పద్మావతి, సప్న రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మహేష్ ముదిరాజ్, అశోక్ రెడ్డి,కవితా, సరిత రెడ్డి,శివకుమార్, ఇంద్రారెడ్డి, విజయ్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, పవన్, రమాకాంత్, యాదయ్య, పవన్ రాజ్ ,గణేష్ , కర్ణాకర్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో

# అక్రమాల జోరు

## ఓపెనింగ్‌తో అక్రమం సక్రమమవుతుందా?

- కేపీహెచ్‌బీ డివిజన్‌లో అడ్డగోలుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు
- అనుమతులకు మించి నిర్మితమవుతున్న అదనపు అంతస్తులు
- మూసాపేట్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అసమర్థ అధికారుల విధి నిర్వహణపై ప్రజల ఆగ్రహం
- ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన షెడ్ నిర్మాణాలపై చర్యలు సున్నా
- ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలను వాడుకుని అక్రమ నిర్మాణదారుల దందా
- ఆకాశాన్ని తాకేలా నిర్మితమవుతున్న భారీ అక్రమ భవనాలు




మెయిన్‌లో..

# సీమ్యాప్ సంస్థ రోడ్డుకు సెటా బ్యాక్ అయి ప్రహారీని నిర్మించుకోవాలి

• **బోడుప్పల్ కమీషనర్ శైలజ స్పష్టీకరణ**



**బోడుప్పల్ జూన్ 09 (జనంసాక్షి):** బోడుప్పల్ లో ఔషధ మొక్కల పరిశోధనా సంస్థ (సీమ్యాప్) చేపడుతున్న ప్రహారీ గోడను రోడ్డుకు కొన్ని అడుగులవరకు సెట్బ్యాక్ అయి నిర్మించుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఏ. శైలజ సంస్థ అధికారులకు సూచించారు. సోమవారం ఆమె కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బొమ్మక్ కల్యాణ్ కుమార్ , కుంభంకిరణ్ రెడ్డి, సింగిరెడ్డి పద్మా రెడ్డి, దానగల్ల యాదగిరి, కొత్త కిశోర్ గౌడ్లు సీమ్యాప్ సంస్థ ఇన్చార్జీ సైంటిస్ట్ కిరణ్ బాబును కలపి సంస్థ చేపడుతున్న ప్రహారీ గోడ నిర్మాణం, డ్రైనేజీ నీరు సంస్థ ఆవరణలోకి వస్తున్న అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఇన్చార్జీ సైంటిస్ట్ కిరణ్ బాబు తమ సంస్థ ఆవరణలోకి కొంతకాలంగా దేవేందర్నగర్ ప్రాంతం నుంచి డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్న విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ వి షయమై పలుమార్లు తాము రాతపూర్వకంగా మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని కిరణ్ బాబు కమీషనర్కు వివరించారు.డ్రైనేజీ నీటి ప్రవాహం కారణంగా తమ ఆవరణలో పరిశోధన కోసం పెంచుతున్న మొక్కలన్నీ పాడవుతున్నాయన్న విషయాన్ని కూడా కిరణ్ బాబు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ నీరు తమ సంస్థ ఆవరణలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కిరణ్ బాబు కమీషనర్కు విన్నవించారు.దీనికి స్పందించిన కమీషనర్ శైలజ త్వరలో డ్రైనేజీ లైన్లను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా అంబేద్కర్ నగర్ కాలనీ వైపు వెళ్లే మార్గంలో సీమ్యాప్ సంస్థ తమ అనుమతి లేకుండా ప్రహారీని నిర్మిస్తున్నారని, దీంతో ఆ కాలనీకి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందన్న విషయాన్ని కమీషనర్ శైలజ సీమ్యాప్ సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి వరకు ప్రహారీ నిర్మాణ పనులను ఆపాలని సూచించారు. అయితే ప్రహారీ విషయమై తమకు కమీషనర్ రాతపూర్వకంగా నోటీసులు జారీ చేస్తే దానిని తమ ఉన్నతాధికారులకు తెలియజేస్తామని సంస్క అధికారులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్ర మంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ కల్యాణ్ కుమార్, సింగి రెడ్డి పద్మా రెడ్డి, కుంభం కిరణ్ కుమార్రెడ్డి. సీనియర్ నాయకులు కొత్త కిశోర్ గౌడ్ దానగల్ల యాదగిరి. మున్సిపల్ డిఈఈ చిరంజీవి. వర్క్ ఇన్స్ స్పెక్టర్లు సతీష్ గౌడ్, రాజేశ్ నాయక్ పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి పెద్దపీట :వాలిదాసు

**శేరిలింగంపల్లి జూన్ 09 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కలిసి మాదాపూర్, హాఫీజ్పేట్ డివిజన్ల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం శేరిలింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనవద్దకు తీసుకువచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, ప్రజల అభ్యున్నతికి నిజాయితీగా పాటుపడతానన్నారు. ప్రజల కోసం పనిచేస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల వెంటే ఉంటానని వాలిదాసు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై పక్కా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, ఆయా డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా ముందుకు సాగుతానని భరోసాని వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మాదాపూర్, హాఫీజ్ పేట్, కొండాపూర్ డివిజన్ ల పరిధిలోని స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పన, మంజీరా పైప్ లైన్ రోడ్డు, నల్లగండ్ల చెరువు అభివృద్ధి, నాల పనులపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయించి అందులో పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నాయ కత్వంలో తెలంగాణ రాష్ట్రం, గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నగర అభివృద్ధికి నిరంతరం సమాలోచనలు చేస్తూ హైదరాబాద్ నాలుదిక్కులా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పైసైతం ఆయా జోలవారీగా నిరంతర సమీక్ష సమావేశాల ప్రక్రియ కొనసాగుతూనే. ఇక నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే నియోజకవర్గలోని ప్రజల తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు వాలిదాసు హామీని ఇచ్చారు.



## జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

• **బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పీర్ మొహమ్మద్ ఫాయత్**



**మోమిన్ పేట జూన్ 9(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి పరిసరాల గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేయగ ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎటువంటి సంబంధం లేని జనంసాక్షి ఎడిటర్ రహిమాన్ పై అక్రమం గా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పీర్ ముహమ్మద్ ఇఫాయత్ సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పర్యావరణనికి, జలకాలుష్యనికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలను ప్రచురిస్తే జీర్ణించు కోలేని ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు పిర్యాదుతో స్థానిక పోలీసులు కక్ష పూరీతంగా జనంసాక్షి ఎడిటర్ రహిమాన్ పై అక్రమంగా కేసులు బనాయించడం సరైంది కాదని, ప్రశ్నించే గొంతు నొక్కడి మేనని మండి పడ్డా రు, ఎడిటర్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాల లేనియెడల రాష్ట్ర ఆందోళన చెపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, పాల్గొన్నారు.

## సెల్ టవర్ వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తును

**– టవర్ ఏర్పాటు ను ఆపాలంటూ వినతి**

**కీసర, జూన్ 09 (జనంసాక్షి):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల ఈడెన్ గార్డెన్ సమీపంలో సెల్ టవర్ ఏర్పాటును నిలిపివేయాలంటూ వినతి పత్రాన్ని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటి పరిధిలోని చీర్యాల రెవెన్యూ పరిధిలో సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల ఈడెన్ గార్డెన్ కాలనీ, శివ సాయి కాలనీ, సాయి కాలనీ, చీర్యాల ప్రాంతంలో నివసించే ప్రజలకు, వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందని టవర్ ఏర్పాటు చేయడానికి కాలనీ వాసులమందిరము వ్యతిరే కిస్తున్నామని, నివాస గృహాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడును కావున సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వకుండా అపవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కి విన్నవించుకున్నామని శివ సాయి సాయి నగర్ కాలనీ, ఈడెన్ గార్డెన్ కాలనీ ప్రజలు నాయకులు తెలిపారు.

## తయారీ యూనిట్‌ను విస్తరిస్తున్న క్వాంటం ఎనర్జీ

**ఖైరతాబాద్, జూన్ 09 (జనం సాక్షి) :** ఈవి ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్‌కు చెందిన ఈవీ స్టార్టప్ క్వాంటం ఎనర్జీ లిమిటెడ్ 2 లక్షల యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో మహేశ్వరంలో తన అత్యా ధునిక తయారీ సదుపాయాన్ని విస్తరిస్తున్నట్లు క్వాంటం ఎనర్జీ ఎండీ చక్రవర్తి చుక్కపల్లి సోమ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో విస్తృత ఉపాధి అవకాశాలను కలి గిస్తూ పరిశ్రమల కోసం తెలంగాణ విజన్‌కు మద్దతిస్తుందని తెలిపారు.

## దేవర యంజాల్‌లో బడిబాట కార్యక్రమం

**శామీర్ పేట్ (జనంసాక్షి):** దేవరయంజాల్ గ్రామంలో మూడవరోజు బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్రాల పంపిణీ, ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి తమ తమ పిల్లలను పాఠశాలలో చేర్పించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి , శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ఛైర్మన్ పేండం లక్ష్మీనారాయణ ,పాఠశాల ఛైర్మన్ కట్ట మీనా కుమారి, ప్రధానోపాధ్యా యురాలు కళ్యాణి , ఉపాధ్యాయులు రవీంద్ర చారి ,శివలక్ష్మి ,లలిత ,మమత ,రాఖీలు పాల్గొన్నారు.

## వేగంగా సాగుతున్న పోచమ్మ ఆలయ నిర్మాణం



**ఉప్పల్ జూన్ 09 (జనంసాక్షి):** ఆలయ గర్భగుడి ద్వారానికి పూజలు చేసిన రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులుఉప్పల్ శాంతినగర్ లోని శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పనులు తుది దశకు చేరుకున్నాయి.ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం ఆలయ గర్భగుడి ద్వారానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కన్నయ్య పంతులు గారు,లింగంపల్లి రామ కృష్ణ గారు,బకారం లక్ష్మణ్ గారు,బోనగిరి దాస్ గారు,ఎడ్ల కృష్ణ, కోడికల్ల రఘు,ముక్క, తిక్క ప్రకాష్,ఎడ్ల చెందర్,సల్ల ప్రభాకర్, తుమ్మల దేవి రెడ్డి, గొల్కొండ రమేష్,అల్వాలా భాస్కర్, అలుగుల అనీల్, జనగామ రామకృష్ణ,నోముల సురేష్, విజయ్ కుమార్ గుప్తా, కుశంగళ సతీష్,ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జీత్తు రెడ్డి, రూతమ్మ గారు, సుశీల, ఇందిరా ,నాని చిన్ని ,అనిత ,విజయ , రేణుక పాల్గొన్నారు.

## ఘనంగా మహంత్ న్రిత్య గోపాల్ దాస్ 87వ జన్మదిన వేడుకలు

• **అయోధ్యలో శుభాకాంక్షలు తెలిపిన మణిదీప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మణిదీప్**




**ఖైరతాబాద్, జూన్ 09 (జనంసాక్షి) :** అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, మధుర కృష్ణ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ శ్రీ న్రిత్య గోపాల్ దాస్ 87 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మణిదీప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మణిదీప్ స్వామీజీని అయోధ్యలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సనాతర ధర్మం పరిరక్షణలో మహంత్ శ్రీ న్రిత్య గోపాల్ దాస్ చేస్తున్న కృషి ఎనలేని దని ఈ సందర్భంగా మణి దీప్ కొనియాడారు. హిందూజాతి భావ జాలాన్ని అణువణువు నింపుకున్న స్వామీజీ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. స్వామీజీ నిండు నూరే ళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ఈ జాతికి దిశా నిర్దేశం చేసేలా ఆయనకు శక్తి సామర్థ్యాలనుతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. స్వామీజీ వేడుకల్లో మణి దీప్‌తో పాటు బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా కూడా పాల్గొన్నట్లు తెలిపారు.

## రామంతాపూర్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



**ఉప్పల్ జూన్ 09 (జనంసాక్షి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పోలీసులు సిఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో రామంతాపూర్ ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు రాచకొండ పోలీసుల బృందం తెలిపింది. చట్టాన్ని ఉల్లంఘించి చేపడుతున్న కార్యక్రమాలపై ఫోకస్ చేసినట్లు అధికారులు అపేర్కొన్నారు. ప్రజల్లో పలు అంశాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల ఏమాత్రం అనుమానం వచ్చినా పి ఏస్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి



**చేవెళ్ల, జూన్ 09 (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచెసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ శిరీష తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల మండలం మీర్జాగూడ గ్రామానికి చెందిన శంకరయ్య (40) కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత 3నెలల నుంచి శంకరయ్య భార్య పద్మతో కలిసి శంషాబాద్లోని ఓ తోటలో కూలీగా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. ఆదివారం స్వగ్రామమైన మీర్జాగూడ గ్రామానికి వచ్చారు. ఇంట్లో లైట్ స్వీచ్ వేయగా లైట్ వెలగక పోవడంతో శంకరయ్య ఇంట్లోని విద్యుత్ మీటర్ వద్ద సమస్య ఏంటో పరిశీలించేందుకు వెళ్లారు. విద్యుత్ మీటర్ను పరిశీలిస్తుం డగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. వెంటనే భార్య సమీపంలో పట్నం మహేందర్రెడ్డి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బొంరాస్ పేటలో 10వ తరగతి టాపర్లకు ఘన సన్మానం



**బొంరాస్ పేట,జూన్ 9 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన 10వ తరగతిలో టాపర్లుగా నిలిచిన 16 మంది విద్యార్థులను వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బొంరాస్ పేట,దుద్యాల మండలాల విద్యాధికారులు హరిలాల్,విజయ రామారావు, ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి,మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, మాజీ ఎంపీపీ వెంకట్ రాములు గౌడ్,బిజెపి నాయకులు విజయ వర్ధన్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనాథలు, నిరాశ్రయుల కోసం 278వ అన్నదానం







**హైదరాబాద్ (జనంసాక్షి):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వాహనంలో సంచరిస్తూ రోడ్ల పక్కన ఫుట్పాత్ మీద ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి 278వ అన్నదాన కార్యక్రమాన్ని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవసభ్యులు అఖిల్, హరీష్ కుమార్, శుభం తదితరులు పాల్గొన్నారు.

## నూతన మంత్రికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, జూన్9 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ నియమితులైన సందర్భంగా సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

- షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ జూన్ 09 (జనంసాక్షి) :** ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు సోమవారం నాడు ఫరూక్ నగర్ మండల విద్యాధికారి టి. మనోహర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం జీపు జాతను జెండా ఊపి ప్రారంభించారు అనంతరం లింగారెడ్డి గూడ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు లింగారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 7 మంది విద్యార్థులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండల విద్యాధికారి టి.మనోహర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేరారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పటికే ఈ నెల ఆరోవ తేదీ నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని ఫరూక్ నగర్ మండలంలోని గ్రామ గ్రామాన కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులలో చైతన్యం తెస్తూ వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమాన్ని ఒక యజ్ఞం లాగా కొనసాగిస్తున్నారు మండల ఎంఈఓ టి. మనోహర్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందేందుకు కృషి చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో తమ చదువులు కొనసాగిస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లింగారెడ్డిగూడ అశోక్ ఉపాధ్యాయులు నర్సింలు గౌడ్, చంద్రశేఖర్, ఇంకా బాలయ్య వెంకటయ్య కృష్ణ శ్రీధర్ రెడ్డి తిరుమలయ్య రాజు పతాంజలి సత్యం సురేష్ గౌడ్ సురేందర్ భాగ్యమ్మ మెగాబాయ్ శాంతాబాయ్ సీఆర్పీలు ఉష రాధాకృష్ణ పాండు నాగమణి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాసటగా నిలవాల్సిన ప్రభుత్వం విద్యా వ్యవస్థపై భారం మోపుతోంది

- విద్యార్థుల బసు పాసుల చార్జీల పెంపు కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం
- వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ల అశోక్

**వికారాబాద్ జూన్ 9 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల బసు పాసుల చార్జీలను పెంచుతున్నట్లు తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడగళ్ల అశోక్ అన్నారు, సోమవారం నాడు అయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు, అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి బోగోస్ మేనిఫెస్టోతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని, అందులో భాగంగానే రోజురోజుకు విద్యారంగా నిర్వీర్యం చేస్తూ 1150 ఉన్న ఆర్డినరీ బస్సు చార్జీలు రేట్లు 1400కు పెంచడం, 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ చార్జీలు 1600 కు పెంచడం, 1440 ఉన్న మెట్రో డీలాక్స్ చార్జీలు 1800 కు పెంచడం ఎంతవరకు సమంజసం అన్నారు, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారి కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారిందన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విద్య భరోసా కార్డు ఐదు లక్షలు, ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం, ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు, ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని, అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు, ఉత్తీర్ణత పొందినటువంటి విద్యార్థులకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహక బహుమతి 25,000 రూపాయల నుండి 1,50,000 వరకు అందిస్తామని ఇచ్చిన హామీలన్నీ ఉట్టివేనా విద్య వ్యవస్థ పై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంత కక్ష కట్టిందన్నారు, ఓవైపు మహి ళలకు ఉచిత బస్సు అంటూనే ఆ భారాన్ని పేద విద్యార్థుల పై నెట్టడం ఏంటన్నారు, ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయా ల్సింది పోయి విద్యార్థులపై భారం మోపుతే విద్యా వ్యవస్థ మరింత క్షీణించిపోతుందని, కనీసం విద్యాశాఖ మంత్రిని కేటాయించలేని స్థితిలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, బస్సు చార్జీలు పెంచుతున్నట్టు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని విద్యా రంగ బాగు కోసం కృషి చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ , అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.



## ఎలుక గూడ గ్రామపురుష బీసీ సేన కమిటీ ఎన్నిక

- కత్తి చంద్రశేఖరాప్ప గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ చారికి నియామక పత్రాన్ని అందజేశారు



**ఎలుక గూడ జూన్ 9 (జనంసాక్షి):** జిల్లేడు చౌదరి గూడ మండల పరిధి ఎలుక గూడ గ్రామంలో సోమవారం నాడు బీసీ సేన గ్రామ పురుష కమిటీ ఎంపికైంది. షాద్నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు కత్తి శేఖర్ అప్ప ఆధ్వర్యంలో పురుషుల కమిటీ ఎంపికైనట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శ్రీకాంత్ చారి ఎంపికయ్యారు. అధ్యక్షులుగా కురుమ యాదయ్య. ప్రధాన కార్యదర్శిగా బోయ యాదయ్య. కురుమ శేఖర్. కోశాధికారిగా సాయి. ఎంపికైనట్లు పేర్కొన్నారు. అదేవిదంగా గ్రామ బీసీ సేన మహిళ కమిటీ నియామకం జరిగిందని అన్నారు. జిల్లేడ్ చౌదరిగుడా మండల బీసీసేన అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎలుక గూడ గ్రామ మహిళ కమిటీ వేయడం జరిగిందని అన్నారు. వడ్డే భీమమ్మకు మండల బీసీసేన అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ నియామక పత్రాని అందజేశారు. తాను మాట్లా డుతూ నన్ను పొలిమేరలో అగౌర పరిచినవలని కూడా నాప్రాణ సమణులుగా బావి స్తానని తెలిపారు.బీసీలు చాలా వెనుకపడుతున్నారు వారిలోపాల చైతన్యం తేవడా నికి నాపోరాటం అని పేర్కొన్నారు.బీసీలు ఐక్యంగా ఉన్నపుడే రాష్ట్రంలో బీసీసీఎం అవుతారని అన్నారు.అగ్రవర్ణాల ఆధిపత్యం కోసం బీసీలను బీసీల చేతనే వారు తిట్టిస్తారని పేర్కొన్నారు. నాడు చాకలి ఐలమ్మ పోరట్టం చేసినట్లుగా మనంకూడా పోరాటం చేయాలని కోరారు. అందురు చైతన్యంగా ఉండి బీసీలను బలపర్చుకోవ లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్ కోండి యాదయ్య.బంధ్యయ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మ్మలోనిగూడలో ఘనంగా బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం



**యాచారం, జూన్ 9(జనంసాక్షి):** యాచారం మండలంలోని తమ్మలోనిగూడ గ్రామంలో కామరాతీ బీరప్ప స్వామి కల్యాణ ఉత్సవాలు ను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్ క్యామ మల్లేష్లు హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు, జాతర నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్తు వెంకట రమణ రెడ్డి, కాలే మల్లేష్, చీరాల రమేష్, పాచ్చ బాషా, రాజేందర్ రెడ్డి ,కారింగ్ యాదయ్య , గిరిగే ఐలయ్య, చంద్రయ్య, బిఆర్ఎస్ వి నియోజకవర్గం అధ్యకులు నిట్టు జగదీష్ , బన్నె శ్రీశైలం, శంకర్ నాయక్ , పాల్గొన్నారు.

## ముదిరాజ్ స్మశాన వాటిక స్థల వివాదం పరిష్కరించాలని వినతి

**బొంరాస్ పేట,జూన్ 9(జనంసాక్షి):** ఏర్పుమళ్ళ గ్రామంలోని ముదిరాజ్ స్మశాన వాటిక స్థల వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్ కు వినతి పత్రం అందజేశారు.కొందరు స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాములు, శ్రీశైలం, మల్లేష్,బస్వరాజ్, అంజిలయ్య,వెంకటయ్య, హన్మయ్య,నర్సింలు,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## విద్యాబ్యా సంపయనం ఎటు..?




**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి):** నిరుపేద తల్లిదండ్రులు మొదలు అత్యున్నతమైన సంపనుల కుటుంబాల అందరిదీ ఒకే ఆలోచన మా పిలల్లు ఉన్నతమైన చదువులు చదవాలి, అత్యున్నతమైన స్థానాలలో ఉండాలి. వీళ్ళ కోరికలు, ఆలోచనలే కార్పొరేట్ విద్యాసంస్థలకు వరంగా మారింది, తల్లిదండ్రుల ఆలోచనలు, కోరికలు మంచివే కానీ స్తోమత ఎంత అనేది ఆలోచించాలి. ఎదురింటివాళ్ళు ఫలానా గొప్ప స్కూల్లో చేర్చారు, ఫలానా గొప్ప కాలేజీలలో చేర్చారు అనే మాయలో పడి, పిల్లల ఆలోచనలను అర్థం చేసుకోవడం మర్చిపోతున్నారు, చదువు ప్రతి ఒక్కరికి అవసరమే, కానీ చదివే చదువు పిల్లలకు అర్థం అవుతుందా లేదా అనేది కూడా అంటే ముఖ్యం, ర్యాంకులు మోతలు మోగించే కార్పొరేట్ మాయలో పడి విద్యార్థులపై వత్తిడి పెంచుతున్నారు, విద్యార్థి చదవగలడా లేదా అని ఆలోచించడం లేదు, విద్యార్థులను అడగడ ం లేదు చదవగలవా లేదా అనే విషయాలను, వాళ్ళ ఆలోచనలకూ మించి తల్లిదండ్రులు ఎక్కువగా ఆలోచించడం వలన అనేక సంఘటనలు ఉత్పన్న మవుతున్నాయి. ఉన్నతమైన చదువు అంటే ఉద్యోగమే కాదు, అనేక మార్గా లు ఉన్నాయని పిల్లలకు తెలియజేయకపోవడం ఇటు తల్లి దండ్రులది, అటు విద్యావ్యవస్థ యజమాన్యాలది. చదువు మనిషి విలువని పెంచాలి, కాలానుగుణంగా మారగలగాలి, క్రమశిక్షణను జీవితంలో భాగంగా అలవర్చుకోవాలి. నేటి విద్యావ్యవస్థ చదువు, క్రమశిక్షణ తప్ప మిగితా అన్ని నేర్పించే శిక్షణ కేంద్రాలుగా మారిపోయాయి. విద్యార్థి అంటే డబ్బులు తీసుకొచ్చే యంత్రమే అనే భావన విద్యాసంస్థలు ఆలోచిస్తున్నాయి. పెట్టు బడి పెట్టె యంత్రాలుగా తల్లిదండ్రులు మారిపోతున్నారు, చదువు జీవితా నికి బంగారు బాటలు వేసే దారులు, విద్యార్థులు ఆ దారులు తప్ప అన్ని దారులలో పయనిస్తున్నారు, లోపం ఎవ్వరిది ? రేయనక, పగలనక కష్టపడి సంపాదించి డబ్బులు కట్టే తల్లిదండ్రులదా? ఫీజులను నిర్దాక్షణంగా వసూ లు చేస్తూ వాళ్లకు తోచిన చదువులు చెప్తున్న విద్యాసంస్థలదా ? కష్టపడి తల్లిదండ్రులు సంపాదించి డబ్బులు కట్టించుకొని చదువును, చదవకుండా తప్పించుకుంటున్నా విద్యార్థులదా? ఎటు వెళ్తుంది విద్యాబ్యాసం.

## హరిత ఎంక్లేవ్‌లో పలు సమస్యలపై ప్రజావాణిలో వినతిపత్రం



**అల్వాల్,జూన్ 9(జనంసాక్షి):** అల్వాల్ల సర్కిల్ హరిత ఎంక్లేవ్ కాలనీ (సర్వే నెం.374) పరిధిలోని సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ కాలనీ వాసులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలు అందజేశారు. కాలనీలో స్మశానవాటిక నిర్మాణం ఆరేళ్లుగా అసంపూర్తి గా ఉండటం, రోడ్డు వసతులలేమి, మురుగు కాలువలు లేకపోవడం, డ్రైనేజ్ వ్యవస్థ నత్తనడకన సాగడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా, ప్రభుత్వ భూముల్లో అనధికారంగా నీటి మోటర్లు, కేబుల్ బాక్సులు ఏర్పాటు చేయడం, వంటి అంశాలను డీసీ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి):**అక్రమంగా డిఫెన్స్ లిక్కర్ బాటిల్, 100 పేపర్ విస్కీ బాటిళ్లను రవాణా చేస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న సంఘటన శేర్‌లింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి లక్ష్మణ్ గౌడ్ వివరాల ప్రకారం డీసీఆర్‌ఆర్ , శంషాబాద్ డీపీఈవో ఆదేశాల మేరకు శంషాబాద్ ఏఈఎస్ ఆధ్వర్యంలో మియాపూర్ నుంచి బాచుపల్లి వరకు రూట్‌వాచ్‌ను నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా మౌలాలికి చెందిన ఉప్పే మదన్‌మోహన్‌రావు ఎక్స్ సర్వీస్‌మెన్ వాహనాన్ని తనిఖీ చేస్తుండగా అతని వద్ద రూ. 24,300 విలువైన డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు (27), 100 పేపర్స్ విస్కీ బాటిళ్లు లభ్యమయ్యాయని వివరించారు. వీటిని అక్రమంగా గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంతింటి కల సాకారం

- లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలు పంపిణీ
- కాంగ్రెస్ యువ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి



**తలకొండపల్లి జూన్ 09(జనంసాక్షి):** సామాన్యుడి సొంతింటి కలను సాకారం చేసేలా ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి అన్నారు.సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజా చేశారు.అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి లబ్ధిదారులైన చిల్కం యాదమ్మ,వంగూరి ప్రభావతి లకు ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు.ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సామాన్యుడి సొంతింటి కల సాకారం కానుందని సంతోషం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేందర్,మాజీ సింగల్ విండో డైరెక్టర్ భూపాల్ రెడ్డి,కోగూరి ప్రభాకర్ రెడ్డి,తడిసిన శ్రీరామ్ రెడ్డి,కోగూరి భగవాన్ రెడ్డి,కాలే మహేష్,కాలె లింగం,సప్పిడి ఈశ్వర్,దుడ్డు మల్లయ్య,జాజాల నరేష్,దొంతం జైపాల్ రెడ్డి,బీస సాయిరెడ్డి,తడిసిన భాస్కర్ రెడ్డి,ఏమిరెడ్డి చంద్రరెడ్డి,తడిసిన సంజీవ రెడ్డి,తడిసిన వేమరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అపోలో క్రెడిల్, చిల్డ్రన్ హాస్పిటల్ విస్తరణకు సిద్ధం

- రాబోయే ఐదేళ్లలో ఏడెనిమిది కొత్త కేంద్రాలు

**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి):** ప్రసూతి, పిల్లల వైద్య సేవలో అగ్రగామిగా ఉన్న అపోలో క్రెడిల్, చిల్డ్రన్ హాస్పిటల్ దేశవ్యాప్తంగా తన సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. రాబోయే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ఏడెనిమిది కొత్త కేంద్రాలు ప్రారంభించేందుకు అడుగులు వేస్తుంది. అందులో ముంబై, హైదరాబాద్ కూడా ఉన్నాయి. ఇది దేశంలోని మహిళలకు, పిల్లలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు చేరువ చేయాలన్న అపోలో క్రెడిల్ సంకల్పానికి నిదర్శనమన్నారు. ఇది అపోలో బ్రాండ్‌పై ఉన్న నమ్మకాన్ని మరోసారి చాటి చెప్పినట్టు అయిందన్నారు. గత 23 ఏళ్లలో అపోలో క్రెడిల్ ఎన్నో విజయాలు సాధించిందన్నారు. మూడేళ్లుగా భారతదేశంలో నెంబర్ వన్గా ప్రసూతి, స్త్రీ రోగ నిపుణుల హాస్పిటల్‌గా గుర్తింపు పొందిందన్నారు. ఇది సంస్థ అభివృద్ధి ప్రస్థానానికి ఓ కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ఇటీవల బెంగళూరులోని ఎలక్ట్రానిక్ సిటీలో నూతన సాంకేతికతతో కూడిన వైద్య కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కేంద్రం ఇప్పటికే అపోలో క్రెడిల్ వైద్య వైభవాన్ని కొనసాగిస్తూ.. గర్భిణీలకు, పిల్లలకు సమగ్ర సేవలు అందిస్తుందని తెలిపారు. అపోలో క్రెడిల్ ఇప్పటివరకు రెండు లక్షల ప్రసవాలు చేసిందన్నారు. అందులో అనేక క్లిష్ట కేసులు కూడా ఉన్నాయన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో కేవలం 28 వారాల గర్భకాలంలో జన్మించిన 760 గ్రాముల బరువున్న శిశువును రక్షించిందన్నారు. అపోలో వైద్య బృందం సమిష్టి శ్రమకు ఇది నిదర్శనమన్నారు. అపోలో క్రెడిల్ ప్రతి దశలోను క్లిష్ట వైద్య పరిస్థితులను అద్భుతంగా నిర్వహించగల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఈ విజయాల్లో టెక్నాలజీ కీలకపాత్ర వహిస్తోందన్నారు.

గర్భధారణ ప్రణాళిక నుంచి ప్రసూతి తర్వాతి సంరక్షణ, పేరెంటింగ్ వరకూ నిరంతర మార్గదర్శనాన్ని అందించేం దుకు అపోలో క్రెడిల్ మొబైల్ యాప్ వినియోగదారులకు అందుబాటులో ఉందన్నారు. వెబ్‌సైట్‌లో లక్షణాల చెక్ మాడ్యూల్ కూడా ఉందని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్య ప్రయాణంలో అవగాహనతో ముందుకు సాగేందుకు సహాయపడుతుందని పేర్కొన్నారు.

## డాలర్ ప్రొటెక్ట్ 'రెయిన్‌గార్డ్' కలెక్షన్

- వర్షాకాలంలో కూడా స్టైలిష్‌గా ఉండండి



**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి):** 'డాలర్' ఈ బ్రాండ్ ఇన్నర్‌వేర్ విభాగంలో ఎంతో పేరుగాంచింది. మొదటి భారతీయ ఇన్నర్‌వేర్ కంపెనీ ఇదే. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డాలర్ ప్రొటెక్ట్ శ్రేణిలో భాగంగా 'రెయిన్‌గార్డ్' కలెక్షన్ ప్రవేశపెట్టింది. ఇవి వర్షం నుంచి రక్షణే కాకుండా, చూడటానికి ఎంతో అందంగా కూడా ఉంటాయి. ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఫ్యాషన్‌తో కూడిన ఈ లైనప్ వర్షాల్లో వెంటనే తడవకుండా స్టైల్‌ను కోల్పోకుండా చేస్తుందన్నారు. వర్షంలో కూడా స్టైల్‌గా ఉండేలా సహకరిస్తుందని తెలిపారు. స్మార్ట్ ట్రెంచ్ కోట్స్ నుంచి తేలికగా తీసుకెళ్లదగ్గ పొంచోలు, ప్యాంట్, షర్ట్ ఉన్నాయన్నారు. పురుషులు, మహిళలు, పిల్లలు అందరికి అనువైన దుస్తులు అందుబాటులో కలవన్నారు. వాతావరణం ఎలా ఉన్నా అనుకూలంగా, అందంగా కనిపించేలా రూపకల్పన చేసిన ఈ దుస్తులు మీ వర్షాకాల వార్డ్రోబ్‌కి చక్కటి ఎంపిక అవుతాయన్నారు. వర్షాకాలంలో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఈ 'డాలర్ రెయిన్‌గార్డ్' కలెక్షన్ రూపొందించామని తెలిపారు. దీని రూపకల్పనలో మన్నికకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వర్షాల్లో అసౌకర్యం లేకుండా స్వేచ్ఛగా తిరగడానికి ఇది సహ కరిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు నమ్మదగిన దుస్తుల శ్రేణిగా నిలు స్తుందని తెలిపారు. ఇవి దేశంలోని అన్ని రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫా రమ్‌లలో రూ.199 నుంచి రూ.1599 వరకు అందుబాటులో కలవన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య అందుతుంది

- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల



**మోమిన్ పేట జూన్ 9(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన గుణాత్మక మైన విద్య అందిస్తున్నందున విద్యలభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పులుసు మామిడి ప్రధానోపాధ్యాయురాలు ఏ విజయనిర్మల పేర్కొన్నారు సోమవారం పులుసు మామిడి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు ఉత్సాహంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండలంలో రెవెన్యూ సదస్సుకు రెండు దరఖాస్తులు

- నేడు కొత్తూరులో రెవెన్యూ సదస్సు
- తహశీల్దార్ పద్మావతి




**బొంరాస్ పేట,జూన్ 9(జనంసాక్షి):** వడిచర్ల,నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహశీల్దార్ పద్మావతి తెలిపారు.వడిచర్ల 01,నాగిరెడ్డిపల్లి 01 మొత్తం 02 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు.రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మంగళవారం కొత్తూరు గ్రామంలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సు ఉంటుందన్నారు.